# సమన్వయంతో పనిచేయాలి



బాప్టిస్టు చర్చి వీధిలో పర్యటించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

బాధితులతో మాట్లాడుతున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మార్చి 6 : ప్రజా సమస్యల పరిష్కారానికి జీహెచ్ఎంసీ, జలమండలి విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ల ఏర్పాటు విషయంలో సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని, పనుల్లో జాప్యం కాకుండా చూడాలని కోరారు. బుధవారం ఎమ్మెల్యే ముషీరాబాద్ డివిజన్ రాంనగర్ బాప్టిస్టు చర్చి వీధిలో జల మండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పర్యటించారు. పైపులైన్, రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ లీకేజీ సమస్యలు పరిష్కరించిన వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. వేసవి ముగిసేలోగా నాలాల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలని, పార్శిగుట్ట రోడ్డు నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సర్కిల్-15 ఈఈ శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ గీత, ఏఈ మురళీ, దాసు, జలమండలి మేనేజర్ శశసాయి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జయసింహ, శ్రీధర్ రెడ్డి, శివముదిరాజ్, నాగులు యాదవ్, మీడియా సెల్ ఇన్‌చార్జి ప్రభాకర్, భాస్కర్, శోభ, ఉమారాణి పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు అండగా ..

చిక్కడపల్లి, మార్చి6: నగరానికి వలస వచ్చి చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి అండగా ఉంటామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం లక్ష్మి తాండకు చెందిన ధీరావత్ కృష్ణ, లక్ష్మి నగరానికి వలస వచ్చి బాగ్‌లింగంపల్లిలో సుందరయ్యపార్కు ఫుట్‌పాత్‌పై విస్తరాకుల(మోదుగు ఆకు) చిరు వ్యాపారం కొనసాగిస్తూ జీవనం గడుపుతున్నాడు.

సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పు అంటించడంతో విస్తరాకులు కాలి బూడిదయ్యాయి.

దీనిపై నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'విస్తరాలకు నిప్పు' వార్తను బుధవారం ప్రచురించింది. స్పందించిన ఎమ్మెల్యే ఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి, తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని, దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన గ్రేటర్ అధ్యక్షుడు కల్యాణ్ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు రమేశ్ యాదవ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో అంబర్‌పేట

గోల్నాక, మార్చి 6 : అంబర్‌పేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. బుధవారం గోల్నాక డివిజన్‌లోని వడ్డెర బస్తీలో రూ.15.30 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైపులైన్ పనులను కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే రఘునాథ్‌నగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ విజయ్ కుమార్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, రహదారుల అభివృద్ధి, పుత్‌పాత్‌ల సుందరీకరణ పనులపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా బస్తీల్లో పాదయాత్ర చేస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్, పలు శాఖల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

వడ్డెరబస్తీలో కార్పొరేటర్ లావణ్యతో కలిసి డ్రైనేజీ పైపులైన్ పనులు ప్రారంభిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## కృతజ్ఞతలు

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా రెండోసారి ఎన్నికైన నానల్ నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిశారు. మేయర్‌కు మొక్కను బహూకరించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ పాల్గొన్నారు.

- మెహిదీపట్నం, మార్చి 6

## అభివృద్ధి పనులు ప్రారంభం

మెహిదీపట్నం, మార్చి 6: ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. బుధవారం మెహిదీపట్నం డివిజన్ పద్మనాభనగర్, పీ అండ్ టీ కాలనీల్లో వీడీసీసీ రోడ్డ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహ్మద్ జహంగీర్, రెహమాన్, మనోహర్, సమీఉల్లా చాంద్ పాల్గొన్నారు

## సీవరేజీ పనులు..

కార్వాన్, మార్చి 6: కార్వాన్‌లోని ఉప్పర్‌బస్తీ నుంచి అన్నపూర్ణ ఆలయం, శ్రీ క్రిష్ణ భవన్, శారదానగర్ చౌరస్తా రోడ్డులో బుధవారం సీవరేజీ పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు వేణు గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.

## ఎల్ ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలి

ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు అశీష్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, బి.పద్మావెంకటరెడ్డి, సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- అబిడ్స్ / అంబర్‌పేట, మార్చి 6

## ఎల్ ఆర్ఎస్‌ను రద్దు చేయాలి

చిక్కడపల్లి, మార్చి 6:ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో బుధవారం లిబర్టీలోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్త, రవి శంకర్ గుప్త, శ్రీనివాస్ యాదవ్, శివా ముదిరాజ్, భాస్కర్, గాంధీనగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు సబ్ కోటా ఇవ్వాలి

మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ కోటా కల్పించాలని, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, (ఎం.పి.)ఆర్.కృష్ణయ్య కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఐక్య వేదిక మహిళా అధ్యక్షురాలు కరుణశ్రీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా బీసీ మహిళా సదస్సు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో టీజేఎస్ చైర్మన్ ప్రొ.కోదండరామ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుజ్జ కృష్ణ, సీపీఐ మాజీ ఎంపీ అజీజ్‌పాషా, నీల వెంకటేశ్, రాజేందర్, జి.కృష్ణయాదవ్, లావణ్య, కల్యాణి, దీపిక పాల్గొన్నారు.

- రవీంద్రభారతి, మార్చి 6

## సమానత్వం కల్పించాలి

చిక్కడపల్లి, మార్చి 6: మహిళలకు రాజకీయ రంగంతోపాటు ఆర్థిక సామాజిక రంగాల్లో సమానత్వం కల్పించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, కన్వీనర్ రమ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' పురస్కరించుకుని సదస్సును నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణ్ జ్యోతి, పద్మశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నర్సుల పాత్ర అభినందనీయం

రోగులకు మెరుగైన వైద్య సేవలందించడంలో నర్సుల పాత్ర అభినందనీయమని ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ కొనియాడారు. బుధవారం ఉస్మానియా దవాఖానకు నూతనంగా నియమితులైన నర్సింగ్ ఆఫీసర్లకు ఈ నెల 6 నుంచి 8 వరకు మూడు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన ఇండక్షన్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేందర్ మాట్లాడుతూ.. అత్యధికంగా పేదలు వచ్చే ఈ దవాఖానలో మెరుగైన సేవలను అందించాలని, దురుసుగా, అమర్యాదగా ప్రవర్తించ వద్దని సూచించారు. కార్యక్రమంలో దవాఖాన అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, ఆర్ఎంవోలు డాక్టర్ కవిత, డాక్టర్ సుష్మ, నర్సింగ్ సైపరింటెండెంట్ సుజాత రాథోడ్‌తో పాటు నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్, మార్చి 6

అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఏసీపీ కె.రాజ్యలక్ష్మి అన్నారు. బుధవారం మాసాబ్‌ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే.లక్ష్మన్‌నాయక్, గైనకాలజిస్ట్ అపూర్వదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, అన్ని విభాగాల మహిళా ఫ్యాకల్టీలు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్, మార్చి 6

## అలరించిన త్యాగరాజ కీర్తనల గానగోష్ఠి

'రాగరాగిణి' సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో త్యాగరాజ పంచరత్న కీర్తనల గానగోష్ఠి విశేషంగా అలరించింది. దూరదర్శన్ పూర్వ సంచాలకుడు డాక్టర్ మధుసూదన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రముఖ శాస్త్రీ సంగీత విద్యాంసురాలు డాక్టర్ శేషులతను సన్మానించారు. కార్యక్రమంలో కవి వడ్డేపల్లి కృష్ణ పాల్గొన్నారు.

- ముషీరాబాద్, మార్చి 6

## విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరణ

అంబర్‌పేట, మార్చి 6: సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆధ్వర్యంలో బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని ట్రాన్స్‌కో ఏడీఈ కార్యాలయం వద్ద బుధవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను నిర్వహించారు. వేదిక చైర్మన్, టెక్నికల్ మెంబర్ బి.లలిత, మెంబర్ ఫైనాన్స్ కె.శోభారాణి, ఇండిపెండెంట్ మెంబర్ వి.అనిల్‌రెడ్డి, ఆజామాబాద్ డీఈ వెంకట్రావు, ఏఈఈ సీనయ్య, కస్టమర్ సర్వీస్ సెంటర్ ఏడీఈ కృష్ణమూర్తి, ఏఈలు పృథ్వీరాజ్, ప్రసాద్, శ్రీనివాస్, ఏఏఓ కృష్ణయ్య నియోగదారులు నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.వెంకటరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చంద్రమోహన్, నాయకులు జె.బాలరాజు, కె.శ్రీహరి, టి.రమేశ్, బాబు, రవీందర్ పాల్గొన్నారు.

## ఎస్సీ 'వర్గీకరణ' చట్టబద్ధతకు చర్యలు తీసుకోవాలి

రవీంద్రభారతి, మార్చి6: దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న మాదిగలకు రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో చట్టబద్ధత కోసం ఏఐసీసీ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో కనకరాజు మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు మాదిగలకు రెండు సీట్లు, మంత్రి వర్గంలో మాదిగ, మాదిగ ఉపకులాలకు 4 మంత్రి పదవులు కేటాయించాలని, లేదంటే మాదిగలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిలివేరు సాంబయ్య, కుందుల సాయినాథ్, పాల్గొన్నారు.

## మాదిగలకు అన్యాయం జరిగితే సహించం

రవీంద్రభారతి, మార్చి6: మాదిగ ఉద్యోగులకు అన్యాయం జరిగితే సహించమని 'మాదిగ రాజ్యాధికార పోరాట సమితి' రాష్ట్ర అధ్యక్షుడు నవీన్‌రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ హైకోర్టులో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన ఏజీ పీలు, అడిషనల్ పీపీలను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించడం తగదని, వారిని విధుల్లో తీసుకోవాలని 'మాదిగ రాజ్యాధికార పోరాట సమితి' నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఉపాధ్యక్షుడు ములుగు కోటేశ్వర్, టి.ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు

## గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ, మార్చి 6: గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ కథనం ప్రకారం.. బుధవారం మలక్‌పేట రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి (40) రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై ఆకుపచ్చ, ఎరుపు రంగు చొక్క, నలుపు రంగు ప్యాంట్ ఉందని, ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. మృతుడి వివరాలకు 8712568495లో సంప్రదించాలని కోరారు.

## కులగణన చేపట్టాలి

కాచిగూడ, మార్చి 6: రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల ముందే కులగణన సర్వే చేపట్టాలని, జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి సూచించారు. బుధవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. కులగణన సర్వేపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి నిర్దిష్టమైన ఉత్తర్వులను జారీ చేయకపోవడంతో బీసీ సంఘాలు నిరాశకు గురవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీసీదళ్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అల్పాహారం అభినందనీయం

కవాడిగూడ, మార్చి 6: పది పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. బుధవారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో రాజపేట్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు ఆధ్వర్యంలో పది పరీక్షలకు సమాయత్తం అయ్యే విద్యార్థులకు అల్పాహారాన్ని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి

కాచిగూడ, మార్చి 6: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. పలు ప్రాంతాల్లో బుధవారం పాదయాత్ర నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కన్నె రమేశ్ యాదవ్, డీఈ రఘు, ఏఈ సబిత, సుభాశ్‌పటేల్, వీరేశ్, బల్వీర్, భీంరాజ్, రవియాదవ్, సంతోష్ పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు

మెహిదీపట్నం, మార్చి 6: గోల్కొండ ఏరియా దవాఖానలో బుధవారం ఎంటామాలజీ విభాగం ఆధ్వర్యంలో దోమల నివారణకు రసాయనాలను పిచికారీ చేశారు. ఈ పనులను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహ్మద్ మజహరుల్లా పరిశీలించారు.

## 8న మహాశివరాత్రి పూజలు

చిక్కడపల్లి, మార్చి 6: వివేక్‌నగర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో 8న మహాశివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహిస్తున్నామని బుధవారం దే కార్యనిర్వహణాధికారి మాచర్ల దేవనాథం, ప్రధాన అర్చకుడు బుగ్గా లక్ష్మీపతి శర్మ తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు కె.కృష్ణమూర్తి, వెంకటాద్రి, ఆచార్యులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి కేంద్రం పెద్దపీట

చిన్నారులను ఎత్తుకొని అక్కున చేర్చుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్

కవాడిగూడ, మార్చి 6: మహిళల అభివృద్ధికి నరేంద్ర మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం ముషీరాబాద్‌లో 'అటల్ బిహారీ వాజ్‌పేయి ఫౌండేషన్' ఆధ్వర్యంలో పసిపిల్లల తల్లులకు 'మోడీ న్యూట్రీషియన్ కిట్ హెల్తీ బేబీ షో' కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత ప్రాజెక్ట్(సీఎస్ఆర్) నిధులతో కిట్‌లను బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే. లక్ష్మణ్‌తో కలిసి ఆయన పంపిణీ చేశారు. అనంతరం బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఎం. రమేశ్‌రామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఆదేశాల మేరకు పిల్లల పౌష్టికాహారం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని, కేంద్ర ప్రభుత్వం మహిళల సంక్షేమ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు.రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ మాట్లాడుతూ.. నరేంద్ర మోడీకి దేశ వ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణను చూసి వపక్షాలు చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్, రాంనగర్, కవాడిగూడ డివిజన్‌ల కార్పొరేటర్లు సుప్రియా నవీన్ గౌడ్, గోడ్పల రచనశ్రీ, రవిచారి, మహంకాళీ జిల్లా ఇన్‌చార్జి శ్యాంసుదర్ గౌడ్, పూస రాజు, విజయలక్ష్మి, భారత్ డైనమిక్ లిమిటెడ్ ప్రొడక్షన్ డైరెక్టర్ పీవీ రాజారామ్, బీజేపీ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల అభివృద్ధికి పెద్దపీట

దేశంలో అన్ని వర్గాల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే. లక్ష్మణ్ అన్నారు. బుధవారం కవాడిగూడ డివిజన్‌లోని బండ మైసమ్మనగర్‌లోని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో కవాడిగూడ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కుమార్ గౌడ్ అధ్యక్షతన ఓబీసీ సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మణ్ మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయని, వారి అభివృద్ధికి చర్యలు తీసుకోలేదన్నారు. కార్యక్రమంలో కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ రచనశ్రీ, మాజీ కార్పొరేటర్ టి. రవీందర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు జి.వెంకటేశ్, పరిమల్‌కుమార్, ఓబీసీ అధ్యక్షుడు ఉమేష్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు మహేందర్ బాబు పాల్గొన్నారు.

- కవాడిగూడ, మార్చి 6

## జీవశాస్త్ర పరిశోధనలతో సమాజ వికాసం

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ మహమూద్

సుల్తాన్‌బజార్, మార్చి 6: జీవశాస్త్ర రంగాల్లో పరిశోధనలు చేస్తూ నూతన ఆవిష్కరణలు చేయడం ద్వారా విద్య, ఉపాధి రంగాల్లోనే కాకుండా సమాజ వికాసానికి అవకాశం ఉందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్ అన్నారు. బుధవారం నిజాం కళాశాల మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్స్ ఇన్ మైక్రోబియల్ బయోటెక్నాలజీ పయనీరింగ్ ది ఫ్యూచర్' పై రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ప్రారంభించారు. మహమూద్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రపంచ పోటీని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులే కాకుండా అధ్యాపకులు నూతన విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. జీవశాస్త్ర రంగంలో హైదరాబాద్ హబ్‌గా మారిందన్నారు. కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ చాంద్ పాషా, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ప్రొఫెసర్ బుర్రి రంగారెడ్డి, ఓయూ మైక్రోబయాలజీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎల్ వెంకటేశ్వర్‌రావు, ప్రొఫెసర్ గీతా శర్మ, నిజాం కళాశాల మైక్రో బయాలజీ ఫ్యాకల్టీతో పాటు దేశ వ్యాప్తంగా వివిధ యూనివర్సిటీల నుంచి 200 ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు సైంటిస్టులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాని వ్యాఖ్యలు విడ్డూరం

బీజేపీ ప్రభుత్వం పది ఏండ్లు అధికారంలో ఉండి మ్యానిఫెస్టోను అమలు చేయలేదని టీపీసీసీ అధికార ప్రతినిధులు గౌరి సతీష్, లింగం యాదవ్, ప్రధాన కార్యదర్శి కౌషిక్ చరణ్ ఆరోపించారు. నాంపల్లిలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పర్యటనకు వచ్చిన ప్రధాని బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకటే అని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మందుల రాజ్‌కిరణ్, అనిల్ పాల్గొన్నారు.

- అబిడ్స్, మార్చి 6

## వ్యక్తి ఆత్మహత్య

అంబర్‌పేట, మార్చి 6: ప్రైవేటు ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన నల్లకుంట పీఎస్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. ఏపీ, ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన పి.రవికిరణ్(32) హైదరాబాద్‌కు వచ్చి, ప్రైవేటు ఉద్యోగం చేస్తూ.. నల్లకుంట శంకరమఠం వెజిటేబుల్ మార్కెట్ సమీపంలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. బుధవారం మధ్యాహ్నం వరకు గదిలోంచి బయటకు రాలేదు. యజమాని రాజేశ్వర్ గమనించగా రవికిరణ్ ఫ్యాన్ హుక్‌కు ఉరి వేసుకొని వేలాడుతూ కనిపించాడు. నల్లకుంట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే మరణించాడు. విషయాన్ని మృతుడి తండ్రి వెంకటేశ్వర్లకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

## మహిళా దినోత్సవం

టోలిచౌకిలో జీహెచ్ఎంసీ యూసీడీ విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జీహెచ్ఎంసీ సర్కిల్ -13 డీసీ శశిరేఖ, డీపీవో లలితకుమారితో కలిసి మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకురాలు ఎం.రేణుక, శారద పాల్గొన్నారు.

- మెహిదీపట్నం, మార్చి 6

## కార్వాన్ ఎమ్మెల్యేకు సన్మానం

కార్వాన్, మార్చి 6 హీరానగర్‌తో పాటు అల్లూరి సీతారామరాజునగర్, సా